




# కరపత్రం

SINCE 2014

గురువారం జూలై 16, 2026 | సంపుటి : 2 | సంచిక : 274 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




# 2047 నాటికి

## మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

- ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర
- అత్యంత అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

**హైదరాబాద్,జులై15 :**
రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది మా లక్ష్యం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ఓఆర్‌ఆర్, విమానాశ్రయం, ఫార్మా కంపెనీలు అనేక సేవలు అందిస్తున్నాయి. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారబోతున్నాం. పరిశ్రమలు, టూరిజం, క్రీడా నైపుణ్యం, వైద్య రంగాల్లో పాలసీలు తెచ్చాం. హైదరాబాద్‌లోని 3వేల ఆర్టీసీ బస్సులు, 2లక్షల ఆటోలను ఈవీలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం.



మిగతాది 2లో



2లో..

# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

- కేంద్రంతో నిరంతర సంప్రదింపులు
- ఉమ్మడి జిల్లాకు గోదావరి జలాల తరలింపు
- ప్రధాన అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో తుమ్మల చర్చ

**హైదరాబాద్,జులై15 :**
అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వీలైనంత త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీతారామ ఎత్తిపోతల పథకంతోపాటు సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. రేపు మంత్రి ఉత్తమ్ ప్రాజెక్ట్ సందర్శన వెళ్తున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజజప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్అండ్‌సీసీ) అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ)కు సంబంధించిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉండటంతో మార్చి 2023 నుంచి ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన సంగతిని గుర్తుచేశారు. ఈ న్యాయపరమైన చిక్కులు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా, పర్యావరణ అనుమతులు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సమన్వయంతో పనిచేస్తూ, కేంద్ర మంత్రులు, శాఖలు, అధికారుల వద్ద అన్ని విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు.



## తుదిదశకు అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తు

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,జులై15 :**
అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దర్యాప్తు తుది దశకు చేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

2లో..



## త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటన

**హైదరాబాద్,జులై15 :**
ఈనెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు.

## 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి

» బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు వెల్లడి

**హైదరాబాద్,జులై15 :**
వరంగల్ ఎయిర్‌పోర్టును 2028 నాటికి పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే ఆ క్రెడిట్ తీసుకునేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



2 లో

## తెలంగాణలో సర్ నమోదు పక్రియ

» గడువును అగస్ట్ 3 వరకు పొడిగించిన ఎన్నికల సంఘం

**హైదరాబాద్,జులై15 :**
తెలంగాణలో సర్ నమోదు పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది.






## కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తా

- సిసి రోడ్డు పనులకు బండి శంకుస్థాపన

**కరీంనగర్,జులై15 :**
కరీంనగర్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. నగరంలోని 47వ డివిజన్‌లో యూడీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 62వ డివిజన్ మంకమ్మతోటలో రూ. 98లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు మేయర్ శ్రీనివాస్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధే లక్ష్యంగా భాజపా పని చేస్తోందన్నారు. కరీంనగర్ నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని.. మరిన్ని నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

## ఐటీ ఎగుమతులు ధమాల్

» దిగజారుతున్న హైదరాబాద్ ప్రభ

» గోదావరి జలాలు లిఫ్ చేయకుండా బాబుకు దాసోహం

» మండిపడ్డ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



**హైదరాబాద్,జులై15 :**
హైదరాబాద్ అనగానే ఒకప్పుడు చార్మినార్ గుర్తొచ్చేది ..ఇపుడు ఐటీ ,ఫార్మా పరిశ్రమలకు హైదరాబాద్ పేరు గాంచిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. వేగంగా పురోగమిస్తున్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళ్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. 2014లో 50 వేల కోట్ల రూపాయలు ఉన్న ఐటీ ఎగుమతులను 2023లో 2 లక్షల కోట్లు దాటేలా కేటీఆర్ శ్రమించారు. 3 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయి నుంచి కేటీఆర్ 9 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయికి కేటీఆర్ హైదరాబాద్‌ను మార్చారు.. ఇపుడు అందరూ సిగ్గుపడేలా పరిస్థితి మారింది. రేవంత్ రెడ్డి 18 గంటలు కష్టపడి ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ కు కాగ్నిజెంట్ రాం రాం అన్నది.. 15 వేల నుంచి 20 వేల ఉద్యోగాలు కల్పించే కాగ్నిజెంట్ విశాఖకు తరలుతోంది. కాగ్నిజెంట్‌ను రెండు చోట్ల విస్తరించేలా గతంలో రెండు ఎంఓయూలు కుదిరాయి. అయినా కాగ్నిజెంట్ హైదరాబాద్ నుంచి విశాఖకు మారుతోంది. లోకేష్ దగ్గర ఉన్న మంత్ర దండం ఏమిటీ..? రేవంత్ దగ్గర లేని దేమిటన్నారు. 7 వేల ఐటీ ఉద్యోగాలు తగ్గాయని భట్టి అసెంబ్లీలోనే చెప్పారు. రేవంత్ రెడ్డి ఉద్యోగాలను మింగేస్తున్నారు. కేటీఆర్ సగటున 60 వేల ఉద్యోగాలు పెంచితే రేవంత్ రెడ్డి 6 వేల ఉద్యోగాలు తగ్గిస్తున్నాడు. ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు కోల్పోయాం.

మిగతాద్ది 2 లో

## సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బోనాలు పండుగ

» తెలంగాణ ఆత్మను ఆవిష్కరించే మహోత్సవం 'ఆషాడ బోనాలు

» అమ్మవార్ల కరుణాకటాక్షాలతో రాష్ట్రంలో వర్షాభావం తొలగాలి

» బోనాల పండువగా నిర్వహించేందుకు రూ. 20 కోట్లు కేటాయింపు

» 16న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం

» రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,జులై15:**
తెలంగాణ ఆత్మను, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాడ బోనాల ఉత్సవాలు తెలంగాణకు ప్రత్యేకమైన శక్తి ఆరాధనా పండుగ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఆషాడ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ కేవలం ఒక ఉత్సవం కాదు, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక మహోత్సవం అని మంత్రి సురేఖ అన్నారు. జూలై 16 నుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సుమారు 3వేలకు పైగా దేవాలయాల్లో అట్టహాసంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మంత్రి సురేఖ తెలిపారు.



2లో..

## గోదావరి జలాలల వృధాను అరికట్టరెందుకు

- మోటర్లు ఆన్ చేస్తే నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు
- ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు విమర్శలు

**ఖమ్మం,జులై15 :**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రాకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



2లో..

# గోదావరి జలాలల వృధాను అరికట్టెందుకు

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన 'సర్' ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ బిఎల్ఏల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. గోదావరి జలాలు
వృథాగా సముద్రం పాలవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయడం లేదని ఆయన ఆరోపించారు. కన్నెపల్లి, దేవాదుల పంప్ హౌస్ లలో నీటిమట్టం పుష్కలంగా ఉన్నప్పటికీ పంపింగ్ చేయడం లేదన్నారు. కానీ, ఆంధ్రా బోర్డర్ కు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం జూలూరుపాడు నుంచి ఏన్కూర్ మండలంలోని సాగర్ కాల్వ వరకు కాలువ తవ్వి సత్తుపల్లి వైపు నీటిని తరలించేందుకు ఆగమేఘాల మీద కాలువలు తవ్వుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం, సీతారామ లాంటి ప్రాజెక్టులను నిర్మిస్తే.. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ప్రస్తుత ప్రభుత్వం వాటిని ఉద్దేశపూర్వకంగా నిరుపయోగంగా మారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల హామీలను గాలికొదిలేసిందని, నిధులు లేవని సాకులు చెబుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో కరువు ఛాయలు అలుముకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, సలహాలు ఇస్తే స్వీకరించకపోగా పచ్చి బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సాగు కోసం నానా అవస్థలు పడుతున్నారని, కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి దాపురించిందన్నారు. పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా రైతుల కళ్లల్లో మట్టి కొడుతున్న ఈ దుర్మార్గపు పాలనపై ప్రజలు, రైతులు ఏకమై నిలదీయాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా వంద శాతం ఓట్ల నమోదు పక్రియను విజయవంతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కదలాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. పార్టీకి మూలస్తంభాలైన బీఎల్ఏలు రాబోయే వారం రోజుల పాటు సైనికుల్లా శ్రమించాలన్నారు. ప్రతి బిఎల్ఏ స్వయంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, అర్హులైన వారందరితో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయించి, వాటిని బూత్ లెవెల్ అధికారులకు అందజేసే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరికైనా ఫారాలు అందకపోతే వెంటనే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి సకాలంలో సమర్పించేలా చొరవ చూపాలని స్పష్టం చేశారు. అప్పటికే ఖమ్మం జిల్లాలో 65 నుంచి 75 శాతం ఓట్ల నమోదు పక్రియ పూర్తయిందని, మిగిలిన పనిని ఈ నెల 24వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నాం. గొప్ప నగరంగా మారాలనే మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం. ఫార్మా పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తీసుకెళ్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు. పన్నెండేళ్ల వ్యవధిలో అమెజాన్ విస్తరణకు రూ.60వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా ఆ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పరస్పర అంగీకారం కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.125 కోట్ల విలువ చేసే ప్రోత్సాహకాలు, రాయితీలు అమెజాన్‌కు అందించింది. తొలి విడతలో భాగంగా.. 24 నెలల్లో నిర్మాణ సంబంధిత పనులు పూర్తవుతాయి. అనంతరం రాబోయే 10 ఏళ్లలో మిగతా పనులు పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, డిజిటల్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ డిజిటల్ సేవలు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు అవసరమైన డిజిటల్ మౌలిక వసతులు మరింత బలోపేతం కావడంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది. 12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

మొదటిపేజీ తరువాయి

అనుమతులు లభించిన వెంటనే పనులు పునఃప్రారంభమై, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక రైతాంగానికి పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో పంప్‌హౌస్-1, పంప్‌హౌస్-2 మధ్య దోమలవాగుపై ప్రస్తుతం ఉన్న 0.20 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.50 టీఎంసీలకు పెంచే ప్రతిపాదనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో చర్చించినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నిల్వ సామర్థ్యం పెరిగితే ఎత్తిపోతల పథకం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని, రెండు పంప్‌హౌస్‌ల మధ్య నీటి లభ్యత స్థిరంగా ఉంటుందని మంత్రి వివరించారు. ఈ ప్రతిపాదనకు నీటిపారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, కార్యరూపంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల వెల్లడించారు. సీతారామ ప్రధాన కాలువపై పంప్‌హౌస్-1, 2, 3 మధ్య అవసరమైన చోట్ల ఎస్కేప్ రెగ్యులేటర్ల ఏర్పాటు అంశంపైనా విస్తృతంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. వర్షాకాలంలో అధిక వరద ప్రవాహం ఏర్పడినప్పుడు కాలువకు నష్టం వాటిల్లకుండా ఉండేందుకు, నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు ఈ రెగ్యులేటర్లు ఎంతో దోహదపడతాయని వివరించారు. కాలువ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అధిక ప్రవాహాన్ని నియంత్రించడం లక్ష్యంగా అవసరమైన సాంకేతిక పరిశీలనలు చేపట్టాలని అధికారులను ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించినట్లు వివరించారు. సత్తుపల్లి ట్రంక్ కాలువలోని యాతలకుంట సొరంగం తవ్వకం పూర్తయిందని, ప్రస్తుతం లైనింగ్ పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 2026 ఆగస్టు నాటికి లైనింగ్ పూర్తి చేసి నీటి విడుదలకు సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సొరంగం పూర్తయితే సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సొరంగం నిర్మాణ బిల్లుల చెల్లింపులను త్వరగా విడుదల చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగితే నిర్మాణ సంస్థలు మరింత వేగంగా పనులు కొనసాగించే వీలుంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పరిహార చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి కోరగా, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. భూసేకరణ పరిహారం అందితే బాధిత రైతులకు ఊరట లభించడంతోపాటు ప్రాజెక్టు పనులు కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందుకు సాగుతాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో అత్యధిక భూములు ఆయిల్‌పామ్ సాగులో ఉన్నందున, సంప్రదాయ డిస్ట్రిబ్యూటరీ కాలువలకు బదులు పైపుల ద్వారా సాగునీటి పంపిణీసాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ తోటలకు నిరంతరం, నియంత్రిత పద్ధతిలో నీరు అందించేందుకు పైప్డ్ ఇరిగేషన్ విధానం మరింత అనుకూలంగా
ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు అత్యవసరంగా సిద్ధం చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సీతారామ ప్రధాన కాలువపై జూలూరుపాడు సొరంగం నిర్మాణం వివిధ కారణాలతో నిలిచిపోయిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యతతో పునఃప్రారంభించి, పాలేరు జలాశయానికి వీలైనంత త్వరగా నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని కోరగా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. పాలేరు జలాశయానికి నీరు చేరితే ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీరతాయని మంత్రి పేర్కొన్నారు. మొత్తంమీద, సీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను సమన్వయంతో పరిష్కరించుకుని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఇరువురు మంత్రులు ఈ సమావేశంలో పునరుద్ఘాటించారు.

## ప్రకృతి పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి

## మిషన్ ప్రకృతి అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి అడ్లూరి

భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని పర్యావరణాన్ని అందించాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన, బాధ్యత పెంపొందించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రకృతిని కాపాడే ఉద్యమంలో గురుకుల విద్యార్థులు ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'మిషన్ ప్రకృతి అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ఉత్తమ పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థి ప్రకృతి మిత్రులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించేందుకు హైడ్రా ద్వారా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడం, వర్షపు నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించడం, నగర పర్యావరణ సమతుల్యతను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని మంత్రి అన్నారు. మొక్కలు నాటడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం, నీటి వనరులను సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. గురుకుల విద్యార్థులు విద్యలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలోనూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి అభినందించారు. మిషన్ ప్రకృతి వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు.

# సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బోనాలు పండుగ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా-జమున సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని, లౌకిక స్ఫూర్తిని చాటుతాయని మంత్రి పేర్కొన్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణతో ప్రారంభమై, ఆగష్టు 13 న హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయంలోని అమ్మవారికి బోనాల సమర్పణ అనంతరం ఘటాల నిమజ్జనంతో ముగుస్తాయని మంత్రి సురేఖ తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు బోనాల ఉత్సవాల్లో పాల్గొనే పరిస్థితుల నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఈ యేడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయించడం పై మంత్రి సురేఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవార్ల దయతో ఈ యేడాది వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి, సమృద్ధిగా పంటలు పండేలా పరిస్థితులు నెలకొనాలని మంత్రి ఆకాంక్షించారు. భక్తులు సంతోషంగా అమ్మవార్లను దర్శించుకుని, బోనాలు సమర్పించి, తిరిగి సంతోషంగా ఇండ్లకు చేరుకునేలా అన్ని శాఖలు ఏర్పాట్లను పూర్తిచేసినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## తుదిదశకు అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి

అతి త్వరలోనే ఈ ప్రమాదానికి సంబంధించిన తుది నివేదిక వస్తోందని పేర్కొన్నారు. త్వరగా నివేదిక ఇవ్వడం కంటే.. ప్రమాదం అసలు నిజాన్ని బయటపెట్టడమే తమకు ముఖ్యమని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గతేడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ఇండియా ఎ-171 బోయింగ్ విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో పాటు భూమిపై ఉన్న 19 మంది.. మొత్తం 260 మంది మృతిచెందారు. ఈ ఘటనలో విమాన వ్యవస్థలు, బ్లాక్ బాక్స్ డేటా, ఇంజిన్ భాగాల విశ్లేషణలో ంంఎః కీలక పురోగతి సాధించింది. పౌర విమానయాన శాఖకు ఐదు ప్రధాన డిమాండ్లతో బాధితుల కుటుంబ సభ్యులు లేఖలు రాశారు. ÷నైల్ రిపోర్ట్ ఇచ్చే ముందు స్వతంత్ర 'ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్ వాలిడేషన్ టెస్టులు' నిర్వహించాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు పురోగతిపై ప్రతి 15 లేదా 30 రోజులకు ఒకసారి కుటుంబాలకు అధికారికంగా సమాచారం అందించాలని అధికారులకు కేంద్రమంత్రి సూచించారు. కేసు విచారణ బృందంలో బోయింగ్ 787 నడిపిన అనుభవం ఉన్న సీనియర్ కమర్షియల్ పైలట్‌ను చేర్చాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు చట్టపరమైన హక్కులను కోల్పోయేలా బాధితులపై ఎలాంటి బలవంతపు ఒప్పందాల సంతకాలు చేయించవద్దని అధికారులను కేంద్రమంత్రి ఆదేశించారు. ఈ ఘటనపై తుది నివేదిక విడుదలకు ఓ కచ్చితమైన కాలపరిమితిని ప్రకటించాలని కుటుంబ సభ్యులు కోరారు. బాధితుల కుటుంబ సభ్యుల లేఖపై కేంద్రమంత్రి స్పందించారు. అంతర్జాతీయ దర్యాప్తు నిబంధనల ప్రకారమే విచారణ వేగంగా సాగుతోందని కేంద్రమంత్రి రామ్మోహన్ స్పష్టం చేశారు.

## కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తా

మొదటిపేజీ తరువాయి

బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్‌నైల్ అని స్పష్టం చేశారు.
ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానిక గా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికి గాంధీభవన్‌కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పని తీరు బాగుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి

మొదటిపేజీ తరువాయి

2011లో రైట్స్ కంపెనీ దేశంలో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సాధ్యాసాధ్యాలపై చేసిన అధ్యయనంలో వరంగల్, కడప పేర్లు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం వచ్చాక ఉడాన్ స్కీంతో ఎయిర్ పోర్టుల పెంపునకు శ్రీకారం చుట్టింది. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులకు ఆమోదం తెలిపింది. అందులో వరంగల్ కూడా ఉంది. భూసేకరణ పూర్తికాకపోవడం వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణం ఇంత ఆలస్యమైంది. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు వస్తోందంటే దానికి కారణం మోదీ. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు రాబోతోందని రామచందర్‌రావు చెప్పారు.

## ఐటీ ఎగుమతులు ఢమాల్

మొదటిపేజీ తరువాయి

మంత్రి శ్రీధర్ బాబు పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలా తయారైంది.. మాట్లాడితే మంత్రి పదవి పోతుంది అనే భయం ఉందన్నారు. ఐటీ మీద ఆధార పడుతున్న వారి పరిస్థితి ఏమిటీ..? దావోస్ పోయి పెద్దపెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి తెచ్చిన పెట్టుబడులపై శ్వేత పత్రం ప్రకటించాలని దాసోజ్ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. దుర్గం చెరువు దగ్గర నిర్మాణ వ్యర్థాల కుప్ప పెద్దది అవుతోంది. మరో జవహర్ నగర్ డంప్ యార్డ్ తయారవుతోంది. కేటీఆర్ హయాంలో టీఎస్ఐ పాస్‌తో 18 లక్షలకుపైగా ఉద్యోగాలు ప్రైవేటు రంగంలో వచ్చాయి. కాళేశ్వరం నీళ్లు ఆంధ్రాకే.. ఐటీ పరిశ్రమలు ఆంధ్రకేనా..? రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రా ?ఆంధ్రాకు ముఖ్యమంత్రా ? లేక ఏపీ సీఎం చప్రాసా అంటూ ప్రశ్నలు కురిపించారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది..? నిరుద్యోగులు ఉద్యోగాలు అడిగితే గొడ్లను బాదినట్టు బాదుతున్నారు..హిట్లర్ పాలనతో పెట్టుబడులు వస్తాయా ? .. సీఎం రక్తం ,బూతు భాషలతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా.. ? కాళేశ్వరంతో నీళ్లు ఇయ్యమంటే రక్తం కావాలంటాడు..గోదావరి జలాలు లిఫ్ట్ చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని రేవంత్ భయపడుతున్నాడని మండిపడ్డారు.

## తెలంగాణలో సర్ నమోదు పక్రియ

మొదటిపేజీ తరువాయి

ఈనెల 24 వరకు ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఆగస్టు 3వ తేదీవరకు పొడిగించింది. అనేక జిల్లాలో సర్‌పై అవగాహన లేక మందకోడిగా కొనసాగుతుండగా గడువు సమీపిస్తుండడంతో అనేక రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతి పత్రాలు అందించాయి దీంతో స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ గడువు పొడిగింపును ప్రకటించింది. అర్హత తేదీగా అక్టోబర్ 1వ తేదీ నాటికి ఓటర్ల వివరాల సవరణను పరిగణనలోకి తీసుకుంటూ నూతన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నూతన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు ఇప్పటికే జూన్ 25 నుంచి ప్రారంభించిన ఇంటింటి సర్వే పక్రియ ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పనులను సైతం అధికారులు ఆగస్టు 3 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితా అధికారికంగా విడుదల కానుంది. ముసాయిదా జాబితా విడుదలైన అనంతరం, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు , తప్పుల మార్పులు-చేర్పులకు సంబంధించిన అభ్యంతరాల స్వీకరణకు ఎన్నికల సంఘం నెల రోజుల పాటు గడువునిచ్చింది. ప్రజలు ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు తమ దరఖాస్తులను సమర్పించే అవకాశం కల్పించారు. ప్రజల నుంచి వచ్చే ఈ అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించిన నోటీసుల జారీ, వాటి పూర్తి స్థాయి పరిష్కార పక్రియను అధికారులు ఆగస్టు 10 నుంచి అక్టోబర్ 8 వరకు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ పక్రియ అంతా ముగిసిన తర్వాత అన్ని సవరణలతో కూడిన తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా ప్రకటించనున్నారు.

## బోనాల జాతరలో హస్తకళా మేళా

**- 16 నుంచి హైదరాబాద్ హెచ్ఎండిఎ గ్రౌండ్‌లో ప్రదర్శన**

ఆషాఢమాస బోనాల మహోత్సవాల సందర్భంగా ఈనెల 16 నుంచి హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన అమ్మకాల మేళా నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ , కమిషనర్ బాల మాయాదేవి తెలిపారు. బోనాల పండుగకు అవసరమైన అన్ని రకాల చేతివృత్తుల ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ,వాకిటి శ్రీహరి , బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హెచ్. హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.గత ఏడాది 30 స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 60 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేతివృత్తులు కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేదరి, చేనేత , పూసల తదితర సంప్రదాయ కులవృత్తులకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించే అవకాశాన్ని ఈ మేళా కల్పిస్తుందని ఆమె వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఈ మేళాను సందర్శించి సంప్రదాయ చేతివృత్తులను ఆదరించి మేళాను విజయవంతం చేయాలని కోరారు.

# మేడ్చల్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశం

■ అధిక సంఖ్యలో పాల్గొన్న ముఖ్యనాయకులు--కార్యకర్తలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గం, మేడ్చల్ డివిజన్ పరిధిలోని జి ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్ ,లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయ రామారావు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ మలిపెద్ధి సుధీర్ రెడ్డి గారు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ నక్క ప్రభాకర్ గౌడ్ గారు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కృషి చేయాలని తెలియజేసారు.**

ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త



క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.
కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ 297 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు)ముదిరాజ్,298 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్శాల సురేందర్ ముదిరాజ్,అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేగు రాజు కురుమ,దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు చీర్ల రమేష్ కురుమ,జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,మర్రి నర్సింహ్మారెడ్డి,వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా,బత్తుల మధుకర్ యాదవ్,నారెడ్డి రవీందర్ రెడ్డి,సాటే నరేందర్ వంజరి,మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,నడికొప్పు



రంజిత్ ముదిరాజ్,రామన్నగారి రాఘవేందర్ గౌడ్,గోమారం బాల్ రెడ్డి,కనకాల శివ కుమార్ (బిపిటి రాజు),బొక్క రఘుపతి రెడ్డి,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ),బండి శ్రీనివాస్ గౌడ్,తొంట యాదయ్య,నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్,పెగుడ శ్యాంరావ్,తొంట సుధాకర్,హనుమంత్ రెడ్డి,దుబ్బ రామస్వామి ముదిరాజ్,భూపాల్ రెడ్డి,రామన్నగారి సంతోష్ గౌడ్,సత్తి రెడ్డి,శివ,రామకృష్ణ,పానుగంటి మహేష్ కుమార్,మహమ్మద్ ఆరీఫ్,విభూది యాదగిరి,చంద్రయ్య గౌడ్,ఆటో విజయ్,లక్ష్మణ్ గౌడ్,మోహన్ రెడ్డి,ప్రభు ముదిరాజ్,శ్రీరాం రెడ్డి,గణేష్,వేముల రంజిత్ రెడ్డి,కటిక వినయ్,మహిళా నాయకురాలు
ప్రేమలత,మల్లీశ్వరి,వినోద,శ్యామల,రేణుక,ఇందిరమ్మ కమిటీ
సభ్యులు,నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి నిత్యను సన్మానించిన జాలి బాల్రెడ్డి



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్**
బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అబాకాస్ హైదరాబాదులో నిర్వహించిన పోటీలలో స్టేట్ చాంపియన్ గా విజయం సాధించిన కరీంనగర్ కార్పొరేషన్ 62 డివిజన్ బిజెపి బూత్ అధ్యక్షురాలు మొగిలి రాధిక రమేష్ కూతురు మొగిలి సాయి నిత్య ను పశ్చిమ జోన్ కన్వీనర్ బాలారెడ్డి స్థానిక కార్పొరేటర్ పెద్దపల్లి శ్రీలేఖ జితేందర్ లు కలిసి శాలువా కప్పి బొకేతో ఘనంగా సన్మానించి అనంతరం స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల నైపుణ్యాన్ని అర్థం చేసుకొని వారికి శిక్షణ ఇప్పించాలని అన్నారు .సాయి నిత్య మరిన్ని విజయాలు సాధించి అలాగే నేషనల్ ఇంటర్నేషనల్ స్థాయిలో విజయ అవకాశాలు పొందాలని అన్నారు .కార్యక్రమంలో పశ్చిమ జోన్ ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేశం, బూత్ అధ్యక్షులు ఓరుగంటి ఆలోచన, బిఎల్ఎ టు లు వంగల రవి, గోపాల్, కాసం సంతోష్ ,సృజన్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు


## ఎస్ఐఆర్ విజయవంతానికి కౌన్సిలర్ల సహకారం అవసరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ ఎస్ఐఆర్ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం లక్ష్యమని, బీఎల్వోలకు కౌన్సిలర్లు పూర్తి సహకారం అందించాలని చైర్మన్ పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్ శ్రీధర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శ్రీధర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

# జమ్మికుంటలో తీవ్ర విషాదం.. కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ మృతి.. ఘటనపై రైల్వే పోలీసుల దర్యాప్తు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 15**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ మంగళవారం రాత్రి మృతి చెందిన ఘటన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానిక ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనతో హౌసింగ్ బోర్డు కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.రైల్వే పోలీసుల కథనం ప్రకారం, మంగళవారం రాత్రి జమ్మికుంట పట్టణ శివారులోని ధర్మారం రైల్వే పట్టాల వద్ద ఓ వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే జీఆర్పీ (రైల్వే) హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ రైల్వే పట్టాలపై మృతదేహం కనిపించడంతో దానిని స్వాధీనం చేసుకుని అవసరమైన పంచనామా ప్రక్రియ పూర్తి చేశారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో మృతుడు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్గా గుర్తించారు. ఈ సమాచారం కుటుంబ సభ్యులకు చేరడంతో వారు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.రామ్మూర్తి గౌడ్ స్థానికంగా కేబుల్ ఆపరేటర్గా పనిచేస్తూ పలువురితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటంతో ఆయన మృతి వార్త పట్టణంలో వేగంగా వ్యాపించింది. ఈ ఘటన తెలిసిన స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



ప్రారంభించారు. మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటి, ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర వ్యక్తిగత కారణాలేమైనా ఉన్నాయా అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నివేదికతో పాటు దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.ఈ విషాద ఘటనతో దాసరి రామ్మూర్తి గౌడ్ కుటుంబంలో తీవ్ర శోకం నెలకొనగా, స్థానిక ప్రజలు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ లో పర్యటించిన ఎస్ ఐ ఆర్ రాష్ట్ర ఇన్చార్జి ఆంటోనీ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్**
ఎస్ ఐ ఆర్ రాష్ట్ర ఇన్చార్జి ఆంటోనీ రెడ్డి కరీంనగర్ కార్పొరేషన్ లో ఎస్ ఐ ఆర్ నిర్వహిస్తున్న ఆయా డివిజన్లో పర్యటించారు. ఓటర్ నిర్వహణ కేంద్రాలకు వెళ్లి బిఎల్ఓ తో మాట్లాడారు. ఓటర్ నమోదు ఎంత పర్సంటేజ్ ఆన్లైన్లో నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు .ఓటర్ నమోదు కేంద్రాల మౌలిక వసతులు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. నమోదు కేంద్రాలలో మౌలిక వసతులు సరిగా లేవని అదేవిధంగా ఆన్లైన్లో చేయుటకు ఆపరేటర్లను ప్రభుత్వం నియమించాలని అన్నారు . ఓటర్లు ఓటు నమోదు చేసుకోవాలని , ఓటర్ ఫారం ఓటర్లకు అందనప్పుడు బిఎల్ఓ లను సంప్రదించి కచ్చితంగా ఓటర్ నమోదు ఫారం తీసుకొని నింపి తిరిగి ఇవ్వాలని సూచించారు .ప్రభుత్వం ఓటర్ నమోదు తేదీని ఆగస్టు మూడవ తేదీ వరకు పొడిగించిందని ఇట్టి అవకాశాన్ని ఓటర్లు సద్దినము చేసుకోవాలని తెలిపారు .కార్యక్రమంలో జిల్లా ఎస్ఐఆర్ ఇన్చార్జి బి ఎల్ ఏ వన్ నాంపల్లి శ్రీనివాస్ ,కరీంనగర్ అసెంబ్లీ ఎస్ఐఆర్ ఇంచార్జి గుజ శ్రీనివాస్, బిజెపి పశ్చిమ జోను జాడి



బాల్రెడ్డి ,బిజెపి నాయకులు గాజశివరాం , ప్రకాష్ ,ఆరవ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ ,చాడ ఆనంద్ ,దయాల మల్లేశం, కాసం సంతోష్ ,నాంపల్లి శంకర్ ,గంటల నరసింహారెడ్డి, జుట్టు మమత, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: విప్ ఆది శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బీసీ భవన్, అంబేద్కర్ భవన్, క్రిస్టియన్ భవన్, ఎస్టీ భవన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాలను పరిశీలించిన ఆయన, ఒక్కో భవనానికి రూ.1.30 కోట్లు మంజూరై టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం తిప్పాపూర్‌లో నిర్మాణంలో ఉన్న మూడో బ్రిడ్జి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు పనులను పరిశీలించి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని, పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, తహసిల్దార్ జయంత్ కుమార్, కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు
సంరక్షణ, సామాజిక ఆడిట్ తదితర అంశాలపై అవగాహన పొందారు. ముగింపు కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి పాల్గొన్న వారికి శిక్షణ ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, డీఈవో నవీన్ కుమార్, ఈఈ రాజేష్ అధికారులు పాల్గొన్నారు.

# అసైన్ భూములకు పూర్తి హక్కులు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి
ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అద్దూరి అనిల్ మాదిగ

**కరపత్రం ప్రతినిధి- ఎల్కతుర్తి:**
రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం గతంలో కేటాయించిన అసైన్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అద్దూరి అనిల్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు ముఖ్యంగా దళితులు ఆదివాసీలు గిరిజన కుటుంబాల జీవనోపాధి కోసం ప్రభుత్వం అసైన్ భూములను కేటాయించిందన్నారు. అయితే ప్రస్తుతం అసైన్ భూములపై ఉన్న చట్టపరమైన పరిమితుల కారణంగా అత్యవసర ఆర్థిక అవసరాలు వచ్చినప్పుడు ఆ భూములను విక్రయించలేని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో వేలాది పేద కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రభుత్వ ఉద్దేశం పేదలకు ఆస్తి కల్పించడం అయినప్పటికీ పూర్తి హక్కులు లేకపోవడం వల్ల వారు ఆ భూములను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్ భూములకు పూర్తి హక్కులు కల్పిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ హామీని వెంటనే అమలు చేసి అసైన్ భూముల పట్టాదారులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు.అలాగే పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు అసైన్ లేదా




ప్రభుత్వం కేటాయించిన భూముల విషయంలో పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివిధ దశల్లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓలు) విధానాలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వం కూడా సమగ్ర విధానాన్ని రూపొందించాలని ఆయన సూచించారు. పేదల జీవనోపాధి ఆర్థిక స్వావలంబన సామాజిక న్యాయం లక్ష్యంగా పూర్తి హక్కులు కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని అద్దూరి అనిల్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

## గురుకుల పాఠశాల సందర్శన

● విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన నరసింగరావు



**గాజంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
కోరుట్ల నియోజకవర్గ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను వెలుమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ తనిఖీలో మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# మాచర్ల రూరల్ సీఐగా ఎం.వేణు బాధ్యతలు స్వీకరణ

**మాచర్ల, (జాతీయ భూమి), జూలై 15 :** పల్నాడు జిల్లా మాచర్ల మండల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.వేణు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం చేసేలా విధులు నిర్వహిస్తానని తెలిపారు. అసాంఘిక




కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం తప్పదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణె తమ ధ్యేయం అన్నారు. ఈ నేపథ్యంలో నూతన సీఐ వేణును రూరల్ పరిధిలోని పలువురు ఎస్సైలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నా 11,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**బీసీ సంఘం జిల్లా నాయకులు దొగ్గలి శ్రీధర్**

**జాతీయ భూమి కరీంనగర్**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.11,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బీసీ సంఘం జిల్లా నాయకులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే అత్యంత కీలకమైన సంక్షేమ పథకమని పేర్కొన్నారు. అయితే బకాయిలు పేరుకుపోవడంతో వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మారినా, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య మాత్రం కొనసాగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందులే నేడు కూడా కొనసాగుతున్నాయని,విద్యార్థుల సమస్యల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో అనేక విద్యాసంస్థలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం,సర్టిఫికెట్లు నిలిపివేయడం,పరీక్షలకు అనుమతి నిరాకరించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు దీనివల్ల పేద విద్యార్థులు తమ విద్యను మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దొగ్గలి శ్రీధర్ ప్రధాన డిమాండ్లు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.11,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.బకాయిల పేరుతో విద్యార్థులపై ఫీజుల ఒత్తిడి, సర్టిఫికెట్ల నిలిపివేత వంటి చర్యలను అరికట్టాలి.ప్రతి విద్యా సంవత్సరంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నిర్ణీత గడువులో విడుదల చేసే శాశ్వత విధానాన్ని అమలు చేయాలి.విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం



కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే దీజ విద్యార్థి, యువజన , సామాజిక సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడతామని బీసీ సంఘం జిల్లా నాయకులు దొగ్గలి శ్రీధర్ , మాదాసు సంజీవ్ , వాయిల రాజ్ కుమార్ , కుసుంబ ఆదర్శ్ , కూర శ్రావణ్ హెచ్చరించారు.

# పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్లు బాధితులకు అందచేత



**పిడుగురాళ్ల అర్బన్ సిఐ వెంకట్రావు వెల్లడి**

**పిడుగురాళ్ల, (జాతీయ భూమి), జూలై 15 :** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2023, 2024, 2025, 2026 సంవత్సరంలో సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితులను కనుగొని, ఆయా బాధితులకు మొత్తం 10 సెల్ ఫోన్లను వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ శాఖ నుంచి తమ సెల్ ఫోన్లు అందుకున్న బాధితులు పల్నాడు జిల్లా ఎస్పీ కి మరియు పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు కి కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తపరిచారు.

# రోడ్డుపై గోవుకు సురక్షిత ప్రసవం..

**మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**

**జాతీయ భూమి ప్రతినిధి జమ్మికుంట, జూలై 15:** జమ్మికుంట పట్టణంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రోడ్లపై సంచరిస్తున్న ఓ గోవుకు ప్రసవ వేదనలు రావడంతో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వెంటనే స్పందించారు. ఆయన ఆధ్వర్యంలో పశువైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ పర్యవేక్షణలో గోవుకు సురక్షితంగా ప్రసవం నిర్వహించి తల్లి, దూడను కాపాడారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో కొందరు గోవుల యజమానులు తమ పశువులను రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలివేస్తుండటం వల్ల రోడ్లపైనే ప్రసవాలు జరగడం, రోడ్డు ప్రమాదాలు సంభవించడం, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గో సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు జమ్మికుంట మున్సిపాలిటీ, పశుసంవర్ధక శాఖ వెటర్నరీ వైద్యుల సహకారంతో రోడ్లపై ఉన్న నాలుగు గోవులకు సురక్షితంగా ప్రసవాలు నిర్వహించి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. మూగజీవాలను రోడ్లపై వదిలేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని, ఇది జంతువుల ప్రాణాలతో పాటు ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు.పట్టణంలోని గోవుల యజమానులందరూ ఈ ప్రకటనను అత్యంత సీరియస్‌గా తీసుకుని ఏడు రోజులలోపు తమ గోవులను గుర్తించి ఇంటికి తీసుకెళ్లి సంరక్షించుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత కూడా రోడ్లపై గోవులను వదిలివేస్తే సంబంధిత యజమానులపై మున్సిపల్ చట్టాల ప్రకారం కఠిన



చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు కూడా విధిస్తామని స్పష్టం చేశారు.మూగజీవాల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు మున్సిపాలిటీకి సహకరించి జమ్మికుంటను ప్రమాదరహిత, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ విజ్ఞప్తి చేశారు

# 18న ఆంధ్ర హాస్పిటల్స్ మహేష్ బాబు ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**నరసరావుపేట, (జాతీయ భూమి) , జూలై 15 :** ఆంధ్ర హాస్పిటల్స్ మరియు మహేష్ బాబు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లల గుండె ఆపరేషన్లకు సంబంధించిన వైద్యశిబిరం పల్నాడు జిల్లా కేంద్రం అయిన నరసరావుపేట పట్టణంలో మొదటిసారిగా ఈనెల 18వ తేదీన అనగా శనివారం



ఉదయం నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా నరసరావుపేట టౌన్ వైట్ సూపర్ స్టార్ కృష్ణ- మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి ఫారూఖ్ బుధవారం మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హాస్పిటల్స్ డాక్టర్ డి.లింగస్వామి పాల్గొని అవసరమైన వారికి గుండె పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. కేవలం ఈ ఒక్కసారి మాత్రమే కాకుండా ప్రతినెల మూడో శుక్రవారం రోజున స్థానిక పల్నాడు రోడ్ లో ఉన్న నాగసరపు రామారావు కాంప్లెక్స్ వెనక సందులో ఉన్న త్రికోటేశ్వర స్కాన్ సెంటర్ నందు వైద్య శిబిరం నిర్వ హిస్తారు అని తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లల వరకు గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారు ఈ వైద్య శిబిరానికి సంప్ర దించవలసినదిగా ఫారూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా - టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ- మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండీ .ఫారూఖ్ బాబు మరియు అభిమాన సంఘం సభ్యులు ఎస్కె .నబీబాజీ, డి .నాగేశ్వరరావు, ఎస్.థామస్, కె.పిచ్చి బాబు, బి.మస్తాన్ రావు, ఎస్కె.సుభాని తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

**జాతీయ భూమి ప్రతినిధి గోదావరిఖని జూలై 15:** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 11 వ్యక్తిని సెకండ్ అడిషనల్ కోర్టు మేజిస్ట్రేట్ గోదావరిఖని ముందు హాజరుపరుచగా తొమ్మిది మందికి రూ.15,500 జరిమానా విధించారు. ఇద్దరు వ్యక్తులకు ఒక వ్యక్తికి ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న ఒక వ్యక్తికి ఒక్క రోజు జైలు శిక్ష విధించారు. మరొకరు వ్యక్తికి ఆటో డ్రైవర్ గా పని



చేస్తున్న వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ వాహనం మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రములు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ

# కరీంనగర్ నగరంలో రూ.1.5 కోట్ల రూపాయల తో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన.

**47వ, 62వ డివిజన్లలో అభివృద్ధి పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి భూమిపూజ**

**జాతీయ భూమి కరీంనగర్**

నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ నగరంలోని 47వ, 62వ డివిజన్లలో ఖ×ణఖీ నిధుల ద్వారా చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ముందుగా 47వ డివిజన్ రామ్‌నగర్‌లోని సిద్ధార్థ స్కూల్ సమీపంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి--ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి, పారిశు



ద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అనంతరం 62వ డివిజన్‌లో శ్రీరామ బుక్ స్టాల్--ఆకుల శైలజ హాస్పిటల్ సమీపంలో ఖ×ణఖీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, నగరంలో నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి



మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, 47వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గాజా రమా శివరాం, 62వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పెద్దపల్లి శ్రీలేఖ జితేందర్, కార్పొరేటర్లు మాసం గణేష్, మేకల వెంకటేష్, ఖాజా చంద్ర, ఎన్నం లక్ష్మి ప్రకాష్, బండారి వేణు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గుంటూరులో ప్రారంభమైన సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

**గుంటూరు, (జాతీయ భూమి), జూలై 15 :** గుంటూరు పట్టణం లోని సిపిఐ కార్యాలయంలోని వీఎస్‌కే హాలు, మల్లయ్య లింగం భవన్‌లో జూలై 15 నుంచి 17 వరకు సీపీఐ గుంటూరు జిల్లా సమితి సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యుల కోసం మూడు రోజుల రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. బుధవారం తొలి రోజు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న సిపిఐ పార్టీ ప్రజా బలాన్ని సాధించడానికి సైదాంతికంగా, రాజకీయంగా, క్రమశిక్షణ పరంగా ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి రాజకీయ శిక్షణ తరగతులు ఎంతో అవసరమని ముప్పాళ్ళ అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై సిపిఐ వైపుకి ఆకర్షించడానికి ప్రజలతో నిత్య




సంబంధాలు, సైద్ధాంతిక నిబద్ధత, క్రమశిక్షణ అవసరమన్నారు. వాటిని ఈ మూడు రోజులు శిక్షణా తరగతులలో నేర్చుకోవడానికి వచ్చిన గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం మార్క్సిజం అంటే ఏమిటి? అనే అంశాన్ని



సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బి.రామయ్య బోధించారు. ఈ తరగతులకు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోట మాల్యాద్రి అధ్యక్షత వహించగా, సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ ఆకిటి అరుణ్ కుమార్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.